క్లుప్తంగా

నకిలీ వస్తువుల విక్రయాలు అరికట్టాలి



సంతలో ప్రచారం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

అరకులోయ రూరల్: నకిలీ వస్తువుల విక్రయాలు అరికట్టాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సుంకరమెట్ట వారపు సంతలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. వినియోగదారులు, వ్యాపారులకు నకిలీ వస్తువుల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న మాట్లాడుతూ గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నిత్యావసర సరకుల ధరలను నియంత్రించాలని, దళారులు, ప్రైవేట్ వ్యాపారుల మోసాలను అరికట్టాలన్నారు. నాయకులు నాన్నిబాబు, బుజ్జిబాబు, కృష్ణ, అప్పన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం


ప్రమాద బాధితుడు సత్యనారాయణకు నగదు అందిస్తున్న తాపీమేస్త్రుల సంఘ సభ్యులు

రాజవొమ్మంగి: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన భవన నిర్మాణ కార్మికుడికి స్థానిక విఘ్నేశ్వర తాపీమేస్త్రుల సంఘ సభ్యులు ఆర్థిక సాయమందించారు. రాజవొమ్మంగికి చెందిన వెచ్చం సత్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స అనంతరం ఆదివారం స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా తాపీమేస్త్రీ సంఘ సభ్యులు బాధితుడికి ఆర్థిక సాయమందించారు. అచ్చారావు, శ్రీను, సత్యనారాయణ, వీరబాబు, రమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ


రగ్గులతో గ్రామస్తులు

అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ నడిమివలస, తోకవలస గ్రామాల్లో ఆదివారం విశాఖపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోని 70 మందికి రగ్గులను పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మధు తెలిపారు. స్వయం కృషి సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజనులకు వ్యవసాయ పనిముట్లను అందజేస్తామన్నారు. అనిల్, నడిమివలస పాఠశాల హెచ్‌ఎం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగుండం ఉత్సవ కమిటీ ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు

హుకుంపేట: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం మత్స్యగుండంలో మహాశివరాత్రి వేడుకల నిర్వహణకు ఆదివారం నూతన ఉత్సవ కమిటీ ఎన్నికైంది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా శాంతకుమారి, అధ్యక్షుడిగా సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా గోపాలపాత్రుడు, జాయింట్ కార్యదర్శిగా మత్స్యకొండ బాబు, బాలయ్య, కోశాధికారిగా రాంబాబుతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డంపింగ్‌యార్డు తరలించండి

అనంతగిరి: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రామైన బొర్రా గుహలు సమీపంలోగల హోటళ్ల వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డును తరలించాలని స్థానికులు కోరుతున్నారు. జనవాసాల మధ్యలోని డంపింగ్‌యార్డు ఉండడంతో ఈగలు, దోమల బెడద నెలకొందని, తీవ్ర దుర్గంధంతో నివసించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యానికి గురై ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి డంపింగ్‌యార్డును వేరే ప్రదేశంలోని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

అద్దంలా దారులు... ఆనందంలో గిరిజనులు

- పులిగొంది గ్రామానికి తారురోడ్డు నిర్మాణం
- పర్యాటక ప్రాంతానికి మార్గం సుగమం
- మెరుగుపడిన రవాణా


పులగొంది గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి

పెదబయలు: ఏళ్ల తరబడి మన్యంలోని చాలా గ్రామాల్లో సరైన రహదారులు లేక గిరిజనులు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. రవాణా సదుపాయం కరువైంది..అత్యవసర సమయాల్లో 108, 104 సేవలు కూడా అందని పరిస్థితి ఉండేది.. ఎక్కడికైనా కాలినడకే శరణ్యంగా మారింది.. అయితే ఇదంతా గతం... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక మన్యంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది.. శివారు గ్రామాల్లో సైతం రహదారి పనులు జోరందుకున్నాయి. గిరి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది...నాటి వరకు అధ్వానంగా ఉన్న దారులు నేడు అద్దంలా దర్శనమిస్తున్నాయి. రవాణా సౌకర్యం మెరుగుపడడంతో గిరిజనులు వేర్వేరు ప్రాంతాలకు వెళ్లి అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకొని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు.

త్వరితగతిన పూర్తయిన రోడ్డు

మండలంలోని కిముడుపల్లి పంచాయతీ వనభంగి రోడ్డు నుంచి పులిగొంది వరకు తారురోడ్డు నిర్మాణం పూర్తయింది. పీఆర్ ప్రాజెక్టు రూ.5.45కోట్లతో తారు రోడ్డు పనులు చేపట్టారు. అనతికాలంలో తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది. కిముడుపల్లి పంచాయతీలో ఎక్కువ జనాభా కలిగిన గ్రామాల్లో ఒకటి పులిగొంది. ఈ గ్రామానికి ఆనుకుని ఎత్తైన ఎంగ్రిక పర్వతం ఉంది. పర్యాటక ప్రదేశంగా ఎంగ్రిక పర్వతం పేరు గాంచింది. ట్రెక్కింగ్ ఔత్సాహికులకు ఈ ప్రదేశం ఎంతో అనుకూలంగా ఉండడంతో రోజు రోజుకు ఎక్కువ సంఖ్యలో తరలివస్తున్నారు. పులగొంది గ్రామం మీదుగా ఎంగ్రిక పర్వతం పైకి వెళ్లడానికి ఈ రోడ్డు ఎంతో అనుకూలంగా మారిందని పర్యాటకులు, స్థానికులు చెబుతున్నారు.

నెరవేర్చిన ఎమ్మెల్యే హామీ

అరకు ఎమ్మెల్యే గతంతో పార్టీ సమన్వయకర్తగా ఉన్నప్పుడు పులిగొంది గ్రామంలో రాత్రి బస చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే తారురోడ్డు సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పులిగొంది గ్రామంలో రహదారి కోసం ప్రత్యేక కృషి చేశారు. దీంతో పాటు ఇటీవల రెండు సార్లు ఎంగ్రిక పర్వతం సందర్శించినపుడు పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ దృష్టికి రహదారి సమస్యను స్థానికులు విన్నవించారు. దీంతో వారు స్పందించి రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.5.45కోట్లతో రోడ్డు పనులు చేయించారు.

రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో మండల కేంద్రానికి వెళ్లేందుకు పూర్తి స్థాయిలో రోడ్డు సదుపాయం కలిగిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెదకోడాపల్లి మీదుగా పాడేరు వెళ్లడానికి కూడ తారురోడ్డు సదుపాయం ఎంతో అనువుగా ఉందని చెబుతున్నారు. గ్రామానికి తారురోడ్డు సదుపాయం కల్పించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు కల నెరవేరింది



గ్రామానికి తారురోడ్డు కల అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతోనే నెరవేరింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించారు. అలాగే పాడేరు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ కూడా చొరవ తీసుకున్నారు. పులిగొంది గ్రామం రహదారి కోసం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.5.45 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఆదివాసీ గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే పాల్గుణ పని చేస్తున్నారు. ఎంగ్రిక పర్వతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

– వంతాల కాసులమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు, కిముడుపల్లి, పెదబయలు

వేగవంతంగా రోడ్ల పనులు



పెదబయలు మండలంలో తారురోడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వనభంగి రోడ్డు నుంచి పులగొంది రోడ్డు వేగంగా పూర్తి చేశాం.అలాగే రూడకోట నుంచి జామిగుడ ఒడిశా మీదుగా రోడ్డు నిర్మాణం జరుగుతుంది. గుల్లేలు నుంచి కొండ్రుం రోడ్డు, జక్కం నుంచి ఇంజరి రోడ్డు పనులు అటవీ శాఖ అడ్డంకి వల్ల జాప్యం జరుగుతుంది. కరుగొండ, చుట్టుమెట్ట రోడ్ల నిర్మాణం త్వరలో చేపడతాం. అన్ని ప్రాంతాల్లో రహదారులు సకాలంలో పూర్తి చేస్తాం.

– ఎం. శంకరరావు, ఏఇ, పంచాయతీ రాజ్ ప్రాజెక్టు, పెదబయలు

వైఎస్సార్‌సీపీ నేతల ఆత్మీయ కలయిక


జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మకు చీర అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: మండలంలోని అరకు సంతబయలు జెడ్పీటీసీ అతిథి గృహంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పార్టీకి మహిళ నాయకులు కీలకమన్నారు. పార్టీలో అధిక సంఖ్యలో మహిళలకు పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జానకమ్మ ఆర్థిక సాయంతో మహిళా ఎంపీటీసీలు, నాయకులకు ఎమ్మెల్యే పాల్గుణ చీరలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వనభోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల పరిధిలోని 14 ఎంపీటీసీలు, ఎంపీపీ, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు లలిత, ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు విజయ, వరహాలమ్మ, రాజేశ్వరి, పద్మ, జెమ్మ, దేవి, మండల మహిళ అధ్యక్షురాలు శాంతి, లలిత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, నాయకులు సింహాచలం, కృష్ణారావు, శ్రీరాములు, గణపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.బి.సాత్రు తదితరులు పాల్గొన్నారు.

12న మానసదేవి విగ్రహ ప్రతిష్ఠ

అడ్డతీగల: పవనగిరిలో మానసదేవి పాలరాతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వచ్చేనెల 12న నిర్వహించనున్నట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమం నిర్వహిస్తున్నామని, భక్తులు తరలిరావాలని కోరారు.

పవనగిరిలో 11న ప్రత్యేక పూజలు

పవనగిరిలో వచ్చేనెల 11న ప్రత్యేక పూజలతో పాటు కుజగ్రహ దోష నివారణ పూజలు నిర్వహించనున్నట్టు క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. క్షేత్రంలోని రుషిపీఠం కల్యాణ మండపం వద్ద పూజాదికాలు చేస్తామన్నారు. దోష నివారణకు సంబంధించి అభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించనున్నామని, భక్తులు తరలిరావాలని కోరారు.

నేడు వారపు సంత

అనంతగిరి: మండల కేంద్రంలోని వైఎస్సార్ సంత బయలు వద్ద సోమవారం వారపు సంత జరుగుతుంది. లక్ష్మీపురం, తెనేపుట్టు, రేగం, తలారీపాడు, పాతకోట తదితర గ్రామాల నుంచి గిరిజనులు అల్లం, పసుపు, తేనె తదితర అటవీ ఉత్పత్తులతో పాటు కూరగాయలు విక్రయిస్తారు.

శరవేగంగా రహదారి పనులు


రోడ్డు పనులను పరిశీలిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ

పెదబయలు: జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలకు, ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వల్లే సాధ్యమవుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ అన్నారు.మండలంలోని రూడకోట నుంచి జామిగుడ వరకు, జామిగుడ నుంచి ఒడిశా సరిహద్దు వరకు జరుగుతున్న రోడ్డు పనులను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఈ రోడ్డుకు కనీసం దృష్టి సారించ లేదని, అయితే అరకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రహదారులకు మహర్దశ చేకూరిందన్నారు. జామిగుడ నుంచి సంగం వరకు రోడ్డు పూర్తయిందని, జామిగుడ నుంచి ఒడిశా సరిహద్దు వరకు జరుగుతున్న పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల మారుమూల పంచాయతీలకు రోడ్డు సదుపాయంతో పాటుగా ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాలకు అనుసంధానం ఏర్పాడుతుందన్నారు. జామిగుడ పంచాయతీ కేంద్రంలోని జామిగుడ గెడ్డకు వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే పాల్గుణ శంకుస్థాపన చేశారన్నారు. రోడ్డు నిర్మాణంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైస్ సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు లక్ష్మణ్, పంచాయతీ కన్వీనర్ రాంనాయుడు.వలంటీర్ కృష్ణ, సత్యారావు, ధనుర్జయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

చింతూరు: మండలంలోని కుమ్మూరు సచివాలయ పరిధిలోని మామిళ్లగూడెం, కుమ్మూరు గ్రామాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మంగళవారం పర్యటించనున్నట్టు ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆయా గ్రామాల్లో పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్ ముచ్చిక నాగార్జున, నాయకులు కుర్సం నాగేశ్వరరావు, సాయిబాబా, విప్లవ్‌కుమార్, రాజు, రత్తయ్య, ధర్మయ్య, పాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్‌నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు


మంత్రి అమర్‌నాథ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సాక్షి, పాడేరు: జిల్లా ఇన్‌చార్జి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు జిల్లా నుంచి నేతలందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలతో కలిసి శనివారం రాత్రి మంత్రి నివాసానికి వెళ్లి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, గజమాలతో సత్కరించారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, నాయకులున్నారు.అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నాగులపల్లి ధనలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ టి.నరసింగరావులు ఫోన్‌లో మంత్రి అమర్‌నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జి.మాడుగుల/గూడెం కొత్తవీధి: రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను విశాఖలోని ఆయన స్వగృహంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అమర్‌నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు, నాయకులు కొండబాబు, ఆనందబాబు తదితరలున్నారు.

కాఫీ రైతులను ఆదుకోవాలి


మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు చిన్నయ్యపడాల్

గూడెంకొత్తవీధి: రింతాడ పంచాయతీ ముల్లుమెట్టలో ఆదివారం గిరిజన సంఘం నాయకులు కాఫీ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధి బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కాఫీ ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్టు ప్రకటనలు చేస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు స్పష్టమైన వివరాలతో ప్రకటన చేయాలని, కాఫీ సాగుపై శ్వేతపత్రం విడుదల చేయాలని, గిట్టుబాటు కల్పించి ఆదుకోవాలని కోరారు. సత్యనారాయణ, బుజ్జిబాబు నాగేశ్వరరావు జీవరత్నకుమార్ చిన్న పాల్గొన్నారు.

డి.భీమవరంలో నేడు 'గడప గడపకు'

అడ్డతీగల: మండలం డి.భీమవరం పంచాయతీ డి.భీమవరం, కోవెలపాలెం, నూకరాయి గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు, పార్టీశ్రేణులు పాల్గొవాలని కోరారు.

గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం


తురాయిమెట్టలో రాత్రి జరిగిన గడప గడపకు కార్యక్రమంలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- ఇరడాపల్లి పరిధిలోని గ్రామాల్లో రాత్రి వరకు నిర్విరామంగా సాగిన 'గడప గడపకు మన ప్రభుత్వం'

పాడేరు రూరల్: గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఏజెన్సీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలంలోని ఇరడాపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని వల్లాయి, బడిమెల, తీగలమెట్ట, కుంచపల్లి, నేరేడువలస, చింతగొంది, గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉదయం నుంచి ప్రారంభమైన కార్యక్రమం రాత్రి వరకు నిర్విరామంగా కొనసాగింది. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 349 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన్యప్రాంతాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. గ్రామ సమస్యలను స్థానిక గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.సూరిబాబు, సర్పంచ్‌లు ఎస్.లక్ష్మణ్‌రావు, జి.అశ్విజ, వి.రాంబాబు, జి.నీలకంఠం, వి.బొంజుబాబు, ఎంపీటీసీ సభ్యులు వి.సుబ్బమ్మ, ఎల్.రామకృష్ణపాత్రుడు, డి.సన్యాసిరావు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్నదొర, నాయకులు లింగమూర్తి, సత్యనారాయణ, కన్నాపాత్రుడు, బాబుల్ పడాల్, సత్యనారాయణ, సూర్యకుమార్, త్రినాథ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు


కాకరపాడు జట్టుకు బహుమతి, చెక్కును అందజేస్తున్న ఎస్‌ఐలు రాజారావు, లోకేష్‌కుమార్

కొయ్యూరు: ఓటమికి నిరాశపడకుండా ధైర్యంగా ఉంటే విజయం వరిస్తుందని కొయ్యూరు, మంప ఎస్‌ఐలు రాజారావు, లోకేష్‌కుమార్‌లు అన్నారు. సాధన ద్వారా మంచి విజయాలు వస్తాయన్నారు. చీడిపాలెం పంచాయతీ సింగవరం యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. పోటీలో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. కాకరపాడు, దొడ్డవరం జట్ల మధ్య ఫైనల్ పోటీ జరిగింది. ఇందులో కాకరపాడు విజయం సాధించింది. రన్నర్‌గా దొడ్డవరం, బెస్ట్ ఫెరఫార్మన్స్ జట్టుగా ఎం.మాకవరం టీమ్‌లు నిలిచాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కష్టపడాలని సూచించారు. పోటీల నిర్వాహకులు సింగవరం యూత్‌ను వారు అభినందించారు. విజేత జట్టుకు రూ.10వేలతో పాటు బహుమతి, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.5వేలు, బహుమతిని అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు బహుమతిని ఇచ్చారు. సింగవరం గ్రామానికి చెందిన ఎం.నాగు, గిరి, తదితరులు పాల్గొన్నారు

గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు


రంపచోడవరంలోని వైద్య శిబిరంలో రోగికి సూచనలిస్తున్న డాక్టర్


రాజేంద్రపాలెంలోని వైద్య శిబిరంలో రోగితో మాట్లాడుతున్న డాక్టర్ శృతి

రంపచోడవరం: మండల కేంద్రంలోని గిరిజన సంచార వైద్యశాలలో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్టు సంస్థ కార్యదర్శి స్వామి వినిశ్చలానందాజీ తెలిపారు. శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్టు చెప్పారు. అవసరమైన వారికి ఈసీజీ, ఎక్స్‌రేలు, రక్తపరీక్షలు చేసినట్టు తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించారు. శిబిరంలో డాక్టర్లు తలారి వెంకట సుబ్బారావు, జి.భాస్కర్, రాయుడు, శ్రీనివాస్, సంపత్‌కుమార్ వైద్య సేవలు అందించారు. రామకృష్ణ మిషన్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

210 మందికి వైద్య పరీక్షలు

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని సత్యగౌరీ కేబుల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. నర్సీపట్నానికి చెందిన లలిత నర్సింగ్ హోం వైద్యులు ఎ.హనుతేజ్, శృతి వైద్య సేవలందించారని, రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారన్నారు. శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ శివారు గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి సేవలందించడం ఆనందంగా ఉందని, మరిన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. కేబుల్ నెట్‌వర్క్ ప్రతినిధులు టి.లోవరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకోవాలి


హుకుంపేటలో ర్యాలీ చేస్తున్న నాయకులు

హుకుంపేట: మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలో అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని 1/70 చట్టం సక్రమంగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొండలరావు, జీసీసీ మాజీ చైర్మన్ లక్ష్మణుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ జిల్లా కార్యదర్శి నైని సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రభుత్వ స్థలాలను గిరిజనేతరులు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి అడ్డుకోవాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేయించి, గిరిజన నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని తీర్మానించారు. సర్పంచ్‌లు సాంబ, పోతురాజు, వెంకటరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు మాట్లాడుతూ 1/70 చట్టం సక్రమంగా అమలుచేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. గిరిజన హక్కులు, చట్టాలను కాపాడాలన్నారు. లక్ష్మణరావు, బాలరాజు, ప్రసాద్, బుజ్జిబాబు, కుమార్ పాల్గొన్నారు

అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సు రేపు

అనకాపల్లిటౌన్ : స్థానిక ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 24న అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సు నిర్వహించనున్నట్టు శారదా వ్యాలీ డెవలప్‌మెంట్ కార్యదర్శి జోగినాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సుకు నాబార్డు అధికారులు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు, శాస్త్రవేత్తలు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.